నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | సోమవారం | 21 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 49 | పేజీలు : 8 | వెల : 4/-




సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి

2 లో..


## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**


# హైడ్రా V/s జీహెచ్ఎంసీ




- వరద నిర్వహణలో హైడ్రా ఫ్లాప్!
- హైడ్రాకు సహకరించని జీహెచ్ఎంసీ
- వర్షాకాలంలో నగరం నరకం చూడాల్సిందేనా?

మొదటిసారి హైడ్రాకు వరద నీటి నిర్వహణ పనులను అప్పగించడంతో కనిపించిన అనుభవలేమితనంతో హైడ్రా పనితనం తేలిపోయిందంటున్నారు. పై ఓవర్లపై, రోడ్డులపై చెత్తను శుభ్రం చేయకుండా జీహెచ్ఎంసీ వదిలేసింది. దీంతో కూడా వరద నీరు నిలించింది.

2 లో..




## రేవంత్ అలా అని వుంటే
# ఇమేజ్ మరోలా ఉండేది



- సీఎం పీఠంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- కాంగ్రెస్ లో దుమారం
- అసమ్మతి గళాలకు అందొచ్చిన అస్త్రం..?
- కాంగ్రెస్ లెక్కలు రేవంత్ ఇంకా అర్థంచేసుకోలేదా

**(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీలో రాణించిన వ్యక్తి ఎక్కడైనా రాణిస్తాడు అన్న నానుడి ఉంది. అదే విధంగా రేవంత్ రెడ్డి ఎక్కడైనా సరే రాణిస్తారు అన్న ఉదాహరణలూ ఉన్నాయి. ఈ రెండింటిపై తాజాగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ చర్చకు తెరవేవడానికి తాజాగా సీఎం పీఠంను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే. తాజాగా ఓ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రాసిపెట్టుకో మరో పదేళ్లు అనగా వచ్చే 2034 వరకు తానే సీఎంగా ఉంటానని స్పష్టంచేశారు. వాస్తవానికి విపక్షాలను మానసికంగా దెబ్బకొట్టాలంటే రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వందశాతం కరెక్ట్ అనే చెబుతారు. కానీ ఓ జాతీయ పార్టీలో మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అదే సందర్భంలో బీసీ సీఎం అన్న నినాదాలు కూడా గత కొంత కాలంగా సాగుతున్నాయి. ఈ తరుణంలో నెక్స్ట్ సీఎం బీసీ వ్యక్తియే అవుతాడు అని ఓ సందర్భంలో టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో మరో పదేళ్ల పాటు తానే సీఎం అంటే ఆ ఛాన్స్ కేసీఆర్ కే కాదు బీసీ వ్యక్తికి కూడా లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేసినట్లు అవుతుంది. ఇపుడు ఇదే రాజకీయ వర్గాల్లో మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ సాగుతోంది.

### రేవంత్ కాంగ్రెస్ ను పూర్తిగా అర్థంచేసుకోలేదా...?

కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు తెలిసిన వారూ ఉన్నారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగానే రాజకీయాల గురించి తెలిసినా వారు ఉన్నారు. దూకుడు రాజకీయాలతో రాణించిన రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ను పసిగట్టలేకపోయారు అన్న చర్చ సాగుతోంది. తాను అనుకున్న లక్ష్యం చుట్టూనే రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

# దద్దరిల్లనున్న పార్లమెంట్

- వర్షాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- ఆపరేషన్ సిందూర్, బిహార్ ఓటర్ల జాబితా సహా పలు అంశాలపై చర్చ
- సభలో అనుసరించాల్సిన వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న కేంద్రం, ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ :**
పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆ తదనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి. ఆపరేషన్ సిందూర్ వివరాలు సమగ్రంగా దేశప్రజల ముందుంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేయనున్నాయి. కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఇటీవలే సమావేశమై ఉభయసభల్లో అనుసరించాల్సిన వ్యూహం, విపక్షాలను కట్టడి చేయడంపై చర్చించారు. ఈ సమావేశాలలో 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకోవాలని కేంద్రం భావిస్తోంది. వీటిలో కొన్ని ఇప్పటికే పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్నవి కాగా,

మిగతా 2వ పేజీలో..



# ఆధార్‌లో సమూల మార్పులు

- వివరాల్లోంచి తండ్రి/భర్త పేరు తొలగింపు
- పుట్టిన తేదీకి బదులు పుట్టిన సంవత్సరం మాత్రమే!
- యూఐడీఏఐ ఉత్తర్వులు.. ఇప్పటికే అమల్లోకి




**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :**
ఆధార్‌లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. మొబైల్ సిమ్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు, ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ఎన్నో అవసరాలకు గుర్తింపుగా తీసుకునే ఆధార్ కార్డులపై ఇక నుంచి తండ్రి/భర్త పేరు ఉండదు. ఆధార్‌లో పేరు కింద ఉండే ఈ వివరాలను తొలగించారు. నిజానికి మొదట్లో తండ్రి/ భర్త పేరు అని ఉండేది. తర్వాత కేరాఫ్ అని మార్చారు. ఇప్పుడు పూర్తిగా

మిగతా 2వ పేజీలో..

# హిందీ జాతీయ భాష కాదు

- బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ విమర్శలు
- బలవంతంగా భాషను రుద్దవద్దని సూచన
- నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని డిమాండ్

**నేటి ప్రభాత సూర్య - తెలంగాణ బ్యూరో:**
హిందీ జాతీయ భాష కాదని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాది రాష్ట్రంలో రాజస్థాన్‌లోని జైపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన, హిందీ భాష అమలు, ఓటర్ల జాబితా వంటి పలు అంశాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని కేటీఆర్ అన్నారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నాయి. రాజకీయ లబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు.
హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లాడానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు

మిగతా 2వ పేజీలో..





## బోనాలపై కుట్ర..

- రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్
- బోనాలపై కొందరు దుష్ప్రచారం
- మోడల్ గోశాల నిర్మాణానికి సహకరిస్తా
- మహంకాళి అమ్మవారికి రాజాసింగ్ మొక్కులు

2 లో..

# హైడ్రా వర్సెస్ జీహెచ్ఎంసీ

- వరద నిర్వహణలో హైడ్రా ఫ్లాప్!
- హైడ్రాకు సహకరించని జీహెచ్ఎంసీ
- వర్షాకాలంలో నగరం నరకం చూడాల్సిందేనా?







**హైదరాబాద్ బ్యూరో- నేటి ప్రభాత సూర్య :** జీహెచ్ఎంసీలో రెండు రోజులుగా వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ పరిధిలో పడిన వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు సిటీ జనం భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈసారి ఆ బాధలు ఉండవని జనం అను కున్న ప్రతి సారి అంతకుమించి ప్రభావం చూపుతు న్నాయి. ఐతే ఈసారి హైడ్రా జీహెచ్ఎంసీ నుంచి వర్షాకాలం నిర్వహణ బాధ్యతలు తీసుకోవడంతో నాలాలతో ఇబ్బంది ఉండదనుకున్నారు. ఎక్కడా నీరు నిలువదని అనుకున్నారు. కానీ హైడ్రా చేసిందేమీ లేదని ప్రజలు దుమ్మెత్తిపో స్తున్నారు.
వర్షాకాలంలో నిర్వహణను హైడ్రా జీహెచ్ ఎంసీ నుంచి తీసుకుంది. ఐతే రెండు రోజు లుగా కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ నీరు నిలిచింది. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాం, ఫ్లై ఓవర్లపై నిలిచిన నీటితో సిటీ మొత్తం సముద్రాన్ని తలపించింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఐతే హైడ్రా వల్లే జీహెచ్ఎంసీ నిమ్మకుండిపోయిందని చర్చ జరుగుతోంది. తమ పనిని కూడా వారి ఖాతాలో వేసుకోవడంతో హైడ్రాకు జీహెచ్ఎంసీ సహకరించడం లేదంటున్నారు. మొదటిసారి హైడ్రాకు వరద నీటి నిర్వహణ పనులను అప్పగించడంతో కనిపించిన అనుభవలేమితనంతో హైడ్రా పనితనం తెలిపోయిందంటున్నారు. ఫ్లై ఓవర్లపై, రోడ్డులపై చెత్తను శుభ్రం చేయకుండా జీహెచ్ఎంసీ వదిలేసింది. దీంతో కూడా వరద నీరు నిలించింది. ఐతే వర్షం సమయంలో హైడ్రా కమిషనర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీన్ని కూడా జీహెఛ్ఎంసీ సీరియస్ గా తీసుకోలేదు. వర్షాలకు నగరం మునిగిపోయే పరిస్థితి వచ్చినప్పటికీ ఎక్కడా జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులు, సిబ్బంది కనిపించలేదు. దీంతో హైడ్రా జీహెచ్ఎంసీ మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు.



## సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి

**నజరానా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం**

**తెలంగాణ బ్యూరో- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ ప్రభుత్వం సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు కోటీ రూపాయలు బహుమానం ప్రకటించింది. లాల్ దర్వాజ బోనాల సందర్భంగా ఈ నగదు పురష్కారం అనౌన్స్ చేసింది. రాహుల్ సిప్లిగంజ్ ట్రిపుల్ ఆర్ సినిమాలో పాడిన పాట జనాలను ఉర్రుతలూగించింది. ఈ పాటకు సంబంధించి ఆ సినిమా ఆస్కార్ అవార్డు దక్కించుకుంది. ఐతే ఎన్నికలకు ముందు అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని రాహుల్ కలి శారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ఆయనను కొనియాడారు. రాహుల్ యువతకు మార్గదర్శకుడన్నారు. ఆ సమయంలో రాహుల్ కు ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐతే లాల్ దర్వాజ బోనాల సందర్భంగా రాహుల్ సిప్లిగంజ్ కు ప్రభుత్వం నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు ఆయ నకు రేవంత్‌రెడ్డి రూ.10లక్షలు ఆర్థికసాయం ప్రకటిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.కోటి పురస్కా రం ఇస్తామని చెప్పారు. ఈ మేరకు ఆ హామీని నేడు నెరవేర్చారు.



## హరిహర వీరమల్లు నిర్మాతపై ఫిర్యాదు

**బకాయిలు చెల్లించాలని డిమాండ్**

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం హరి హర వీరమల్లు. ఈ మూవీ ఈ నెల 24న విడుదల కానున్నది. ఈ మూవీని ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం తెరకెక్కించారు. తమకు బకాయిలు ఉన్నారని.. వాటిని వసూలు చేయించాలని రెండు సంస్థలు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులకు సంబంధించి రెండు సినిమాల విషయంలో ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను ఆయన ఇప్పటి వరకు చెల్లించలేదని రెండు సంస్థలు ఆరోపించాయి. 'ఆక్సిజన్' మూవీకి సంబంధించి రూ.2.5 కోట్ల రికవరీ కోసం ఏషియన్ ఎంటర్‌ప్రైజెస్, అలాగే 'ముద్దుల కొడుకు','బంగారం' చిత్రాలకు సంబంధించిన రూ.90వేల రికవరీ కోసం మహాలక్ష్మీ ఫిల్మ్స్ ఫిల్మ్ చాంబర్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది. హరి హర వీరమల్లు మూవీ విడుదలకు ముందే తమ బకాయిలు వసూలు చేయాలని రెండు సంస్థలు కోరాయి. అయితే, ఈ విషయంలో ఇతర డిస్ట్రిబ్యూటర్లు సహకరించాలని కోరడంతో పాటు ఫిల్మ్ ఛాంబర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి. అయితే, పవన్ సినిమా విడుదలకు సమయం పడుతున్న నేపథ్యంలోనే వివాదంలో చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది. హరిహర వీరమల్లు మూవీ రెండు పార్టులుగా రానున్నది. తొలి పార్ట్-1 24న విడుదల కానున్నది. హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్నది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మించారు.

## పెళ్లి విషయం దాచి మరో వివాహం!

- హైదరాబాద్‌లో ఓ యువకుడి మోసం
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** ప్రేమించిన యువతితో జరిగిన పెండ్లిని రహస్యంగా ఉంచి మరో యువతితో వివాహానికి సిద్ధమయ్యాడో ఓ వంచకుడు. ఆ విషయం తెలిసి నిలదీసేందుకు వెళ్తే.. బెదిరించాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. హైదరాబాద్‌లోని మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట ఎల్లారెడ్డిగూడలో నివాసించే ఓ యువతి(24) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. రెండేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన హరీశ్(25) ఆమెను ప్రేమిస్తున్నానని ప్రపోజ్ చేశాడు. హరీశ్‌ను ప్రేమను సదరు యువతి కూడా అంగీకరించింది. కొంతకాలం తర్వాత సదరు యువతిని హరీశ్ అమీర్‌పేట దుర్గమ్మ గుడిలో వివాహం కూడా చేసుకున్నాడు. అయితే ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచాడు. పెళ్లి తర్వాత ఇద్దరూ కలిసి కాపురం కూడా పెట్టారు. ఈ క్రమంలో సదరు యువతి గర్భం దాలిస్తే బలవంతంగా అబార్షన్ కూడా చేయించాడు. అయితే ఇటీవల తన అమ్మమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెప్పి ఊరెళ్లిన హరీశ్.. అక్కడ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఆ ఫొటోలను అతని స్నేహితుల ద్వారా అందుకున్న సదరు యువతి.. హరీశ్ ఊరికి వెళ్లి అతని కుటుంబసభ్యులను కలిసింది. ఇప్పటికే తనను పెండ్లి చేసుకుని మరో అమ్మాయితో పెండ్లికి ఎలా సిద్ధమయ్యావని హరీశ్‌ను నిలదీసింది. కానీ అంతా ఒక్కటై సదరు యువతిని బెదిరించారు. హరీశ్‌తో సంబంధం లేదని రాయించి ఆమెతో బలవంతంగా సంతాకాలు చేసుకున్నారు. అలాగే గతంలో జరిగిన పెండ్లి విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించి.. అక్కడి నుంచి పంపించేశారు. దీంతో జిన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు కేసును మధురా నగర్ పీఎస్‌కు బదిలీ చేశారు.

## ఇమేజ్ మరోలా ఉండేది

మొదటిపేజీ తరువాయి..

రాజకీయ వ్యూహాలు ఉంటాయి. అందుకే ఆయన రాజకీయ ప్రస్థానం చాలా వేగంగా ఎగబాకి ఏకంగా సీఎం పీఠం అందు కొనేంతగా చేరుకొంది. ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో ఆయన ఎదిగిన తీరు అనన్యసామాన్యమనే చెప్పాలి. కాంగ్రెస్ అంటే ఒకమహా సము ద్రం. ఇందులో ఎవరేంటి అన్నది అర్థం కాదు. అయితే రేవం త్‌రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ పూర్తి మద్దతు ఉండటంతో స్వతంత్రంగ దూసుకెళ్తున్నారు. అయితే ఆయన తరచూ పదేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పుకొచ్చేవారు. కానీ తాజాగా ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 2034 వరకూ మరో పదేళ్ళ పాటు తానే తెలంగాణా సీఎం గా ఉంటానని గట్టిగా చెప్పారు. అప్పటిదాకా హస్తమే రాజ్యం చేస్తుంది కాబట్టి ఆశలు అన్నీ వదిలేసుకోవాలని కూడా బీఆర్ ఎస్‌కి సూచించారు. అయితే రేవంత్ రెడ్డి ఈ గంభీర ప్రకటన అనుకోవచ్చు. సవాల్ అనుకోవచ్చు. ధీమా అనుకోవచ్చు. తన నోటి నుంచి వెలువరించేటపుడు ఎదురుగా ఉన్న బీఆర్ఎస్ గులాబీ పార్టీనే కాదు కాంగ్రెస్ పార్టీలోని అస మ్మతి స్వరాలను కూడా ఆయన పరిగణనలోనికి తీసుకోవాలి. అక్కడే సీఎం రేవంత్ రెడ్డి స్మాల్ మిస్టేక్ చేశారని అంటు న్నాయి రాజకీయ వర్గాలు. ఆయన పదేళ్ళ పాటు తెలంగాణలో కాంగ్రెస్ అధికా రం ఉంటుందని చెప్పడం వరకూ సబబే అనుకోవాలి కానీ తానే ఆ మొత్తం కాలం సీఎం అనేసారికి మాత్రం కాంగ్రెస్ వర్గాలకు అందులో సీనియర్లకు ఎక్కడో ఆవే దన నిరాశ కలుగుతుందని ఊహించలేకపోయారు రేవంత్ రెడ్డి.
కాంగ్రెస్ లో చూస్తే దాదాపుగా అందరూ సీఎం క్యాండిడేట్లు గానే ఉంటారు. అలాంటి కాంగ్రెస్ లో సీనియర్లను కాదని రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇవ్వడం ఒక అద్భుతమే అనుకోవాలి. మరి ఆయన పదేళ్ళు తానే సీఎం అంటే ఎప్పటికైనా ఆ కుర్చీ ఎక్కాలనుకునే సీనియర్లకు నిండా నిరాశ కలుగుతుంది. ప్రజల్లో ఉన్న చరిష్మా ఆధారంగా రేవంత్ రెడ్డి ఈ ఐదేళ్ళూ సీఎం గా ఉండవచ్చు. మళ్ళీ పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తే ఆయనకే హైకమాండ్ పిలిచి మళ్లీ సీఎం పీఠం అప్పగించవ్చు. కాంగ్రెస్ లోనే పుట్టి జీవితాంతం ఆ పార్టీలో ఉంటూ మూడు దశాబ్దాల పాటు సీఎం పదవి కోసం వేచి చూసిన వైఎస్సార్ సైతం తానే పదేళ్ళ పాటు సీఎం అని అనలేదు. కాంగ్రెస్ లో అవకాశాలు ఎంత సులువుగా వస్తాయో అంతే అనూహ్యంగా చేజారుతాయి కూడా. ఈ రోజున రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇచ్చింది ఆయనకు ఉన్న ప్రజాకర్షణ శక్తిని చూసే అని అంటారు. ఆయనకు అంటూ ఒక బలమైన అనుచర వర్గం కూడా కాంగ్రెస్ లో ఉంది. ఇక జాతీయ స్థాయిలో చూస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. ఒక వేళ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వివిధ రాష్ట్రాల్లో బలపడితే అపుడు పరిస్థితి లెక్కలు వేరుగా ఉంటాయి. అలాంటి సమయాల్లో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయనకే చేటు చేస్తాయన్నది రాజకీయ వర్గాల భావన. అదే సందర్భంలో బీసీ సీఎం అని డిమాండ్ వస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సొంత పార్టీలోని తన ప్రత్యార్థులకు అస్త్రం అందించినట్లేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ లో మొదలైన అలజడి ఇపుడే చల్లారుతుందా లేదా ఇంకా కొనసాగే అవకాశముందా అన్నది వేచిచూడాల్సిందే.

## దద్దరిల్లనున్న పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి..

8 బిల్లులు కొత్తగా ప్రవేశపెట్టనున్నట్లు లోక్‌సభ వర్గాలు తెలిపాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది. వచ్చే నెల 21న వర్షాకాల సమావేశాలు ముగియనున్నాయి. రేపటి నుంచి పార్లమెంట్ వర్షకాల సమవావేశాలు జరగనున్న నేపథ్యంలో.... కేంద్ర ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంటు భవన సముదాయంలోని ప్రధాన హాల్‌లో పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రులతో పాటు, ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరయ్యారు. ఉభయసభలు సజావుగా కొనసాగేందుకు సూచనలు తీసుకోవడం, ఉభయసభలలో చర్చించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగి రిజిజు మాట్లాడుతూ... అర్థవంతమైన చర్చకు ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోందని... ప్రజా సమయాన్ని వృథా చేయకుండా వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని పార్టీలు దీనికి సహకరించాలని కోరారు.

## ఆధార్‌లో సమూల మార్పులు

మొదటిపేజీ తరువాయి..

తొలగిస్తూ 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ)' నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి కొత్త ఆధార్ నమోదులో తండ్రి/భర్త వివరాలు సమర్పించాలని కోరబోమని యూఐడీఏఐ తెలిపింది. అలాగే పుట్టినతేదీకి బదులు ఇకనుంచి కేవలం పుట్టిన సంవత్సరాన్నే నమోదు చేస్తారు.
దీనికి సంబంధించి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు ఉత్తర్వులు జారీచేశారు. కొత్త మార్పులను గతంలోనే పేర్కొనగా.. ఈ నెల 18 నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే తండ్రి/భర్త పేరు ఉన్న ఆధార్ కార్డులను అప్‌డేట్ చేస్తే ఆ పేర్లు తొలగించబడతాయి. అలాగే పుట్టినతేదీ స్థానంలో పుట్టిన సంవత్సరం మాత్రమే వస్తుంది. 18 ఏళ్లలోపు ఉండే పిల్లల (మైనర్ల) ఆధార్‌లోనే మాత్రమే కేరాఫ్ స్థానంలో వారి తండ్రి పేరు ఉంటుంది.

## బోనాలపై కుట్ర..

- రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్
- బోనాలపై కొందరు దష్ప్రచారం
- మోడల్ గోశాల నిర్మాణానికి సహకరిస్తా
- మహంకాళి అమ్మవారికి రాజాసింగ్ మొక్కులు



**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** బోనాల సంస్కృతి నాశనం చేయడానికి చాలా కాలంగా కుట్ర జరుగుతోందని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. 'బోనాలపై తాగి ఆడే బోనాలు' అని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రచారం తప్పు అని.. బోనాలపై కుట్ర జరుగుతోందని చెప్పుకొచ్చారు. సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రాజాసింగ్‌ని ఘనంగా సత్కరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో రాజాసింగ్ మాట్లాడారు. వేలాదిమంది సింహవాహిని అమ్మవారి దర్శనం కోసం వస్తున్నారని చెప్పుకొచ్చారు. యావత్ భారతదేశంలో ఉండే హిందువుల అందరిపై సింహవాహిని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానని అన్నారు. దర్శనం అనంతరం ఓ మంత్రి తనతో మాట్లాడారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటేనని, మోడల్ గోశాల కట్టడానికి తన సహకారం కావాలని ఆ మంత్రి తనను కోరారని చెప్పుకొచ్చారు. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవంగా కడతామని గత ప్రభుత్వాలు గుడిపై రాజకీయం చేశారని విమర్శించారు ఎమ్మెల్యే రాజాసింగ్.

## హిందీ జాతీయ భాష కాదు

మొదటిపేజీ తరువాయి..

లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. కేంద్రం ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉద్యోగం చేయడానికి వెళ్ళిన వ్యక్తిని తప్పకుండా హిందీ నేర్చుకోవాలని బలవంతం పెట్టడం తప్పు అన్నారు. హిందీ భాష కోసం బడ్జెట్ లో రూ.50 కోట్లు ఇచ్చినప్పుడు, తెలుగు, బెంగాలీ భాషల కోసం ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఒక వ్యక్తిపై హిందీ నేషనల్ భాష అని ఎందుకు రుద్దుతున్నారు అని ప్రశ్నించారు. తెలుగు భాషను రుద్దనప్పుడు, మా మీద హిందీని ఎందుకు రుద్దుతున్నారన్నారు. హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకు వదిలేయండి.. అంతే కానీ వారిపై రుద్దకండి అన్నారు కేటీఆర్.

## జైళ్లు శిక్షణ సంస్థగా ఉండాలి

- కారాగారవాసంపై ప్రొఫెసర్ ఘంటా వ్యాఖ్యలు
- ఖైదీల లీగల్ రైట్స్ అంశంపై అవగాహన సదస్సు



**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** కేంద్ర కారాగారం అంటే శిక్షించే సంస్థ కాదని, శిక్షణ ఇచ్చే సంస్థగా గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఆదివారం ప్రొఫెసర్ రామిరెడ్డి మెమోరియల్ యాక్టివిటీస్‌లో భాగస్థ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఖైదీల కోసం లీగల్ రైట్స్ అండ్ పర్సనాలిటి డెవలప్‌మెంట్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యుగంలో విద్య అందరికి అవసరమని, సమాజ అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కృషి చేస్తుందన్నారు. కేంద్ర కారాగరంలో శిక్ష అనుభవించే ఖైదీలకు విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులను ఖైదీలు సరిదిద్దుకొని విద్యను అందిపుచ్చుకొవాలని సూచించారు. జైలు జీవితం అనంతరం ఖైదీలకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.
కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల సంక్షేమానికి జైళ్ల శాఖ కృషి చేస్తుందని, ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ బీనా చింతలపూరి కుటుంబం మానవ విలువలపై అవగాహన కల్పించగా ప్రొఫెసర్ మురళీకృష్ణ న్యాయం పొందే హక్కులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రొఫెసర్ సుధారాణి ఖైదీల న్యాయమైన హక్కులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు కాళిదాస్, శశికాంత్, రామయ్య, జైలర్ జ్యోతిర్మయిరెడ్డిలతో పాటు డిప్యూటీ జైలర్లు, వార్డెన్లు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.



## గద్వాలలో రూ.35కే చీర!

**గద్వాల- నేటి ప్రభాత సూర్య :** ఏదైనా ఆఫర్ ఉందంటే చాలు పనిగట్టుకుని అక్కడ వాలిపోయే వాళ్లు చాలామంది ఉన్నారు. అందుకే వ్యాపారులు రకరకాల ఆఫర్‌లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లాలో కాసమ్ షాపింగ్ మాల్‌లో రూ.35కే చీర ఆఫర్ ప్రకటించారు. దాంతో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఉదయం షాపింగ్ మాల్ తీయకముందే అక్కడికి చేరుకున్నారు. ఇంట్లో పనులను పక్కనపెట్టి మరీ షాపింగ్ మాల్ దగ్గర క్యూలైన్‌లో నిలబడ్డారు. షాప్ తీయకముందే మహిళలు భారీ సంఖ్యలో బారులు తీరడం చూసి ఆ మార్గంలో వెళ్లేవాళ్లు ఆశ్చర్యపోతున్నారు.

## రంగాపూర్‌లో కోట మైసమ్మకు ఘనంగా బోనాలు, పూజలు

### పోతురాజు వేషధారణలో గౌడ సోదరులు భక్తి కార్యక్రమాలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 20) :**
షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలో రంగాపూర్ గ్రామంలో కోట మైసమ్మ అమ్మవారికి గౌడ సోదరులు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. పోతురాజు వేషధారణలో పండుగ వేడుకలను మరింత విశిష్టంగా, రంజింపజేశారు. గ్రామ సంప్రదాయాల ప్రకారం ఆలయానికి ఊరేగింపుగా, డప్పుల ధ్వనులతో, అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ గౌడ సోదరులు భక్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో నవపేట్ రవీందర్ గౌడ్, శేఖర్ గౌడ్, అర్జునయ్యగౌడ్, లింగం గౌడ్, ఎన్. శ్రీనివాస్ గౌడ్, ఎన్. శేఖర్ గౌడ్, కే. శేఖర్ గౌడ్, ఎన్. రామారావు గౌడ్, కే. శ్రీనివాస్ గౌడ్ తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు. వీరందరూ కలిసి కోట మైసమ్మకు బోనాలు సమర్పించి గ్రామాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారి ఆశీస్సులు ప్రార్థించారు. బోనాల పండుగతో గ్రామమంతా భక్తిమయ వాతావరణంలో మునిగిపోయింది. గౌడ సోదరుల సమిష్టి పూజలు గ్రామ సంస్కృతి, ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

## నిత్యావసర సరుకుల పంపిణీ




**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 20:**
హ్యూమన్ రిలీఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అమీన్ బాషా ఆదివారం స్థానిక సుందరాచార్యుల వీధిలో పేదవారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా తనకు ఇచ్చిన దాంట్లో పేదలకు పంచడం విధిగా భావించి ఈరోజు నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మనిషి పుట్టినప్పటి నుంచి చచ్చేవరకు డబ్బు అవసరం అని అయితే దాని కోసం చెడు మార్గంలో నడవడం మంచిది కాదని హితవు పలికారు. సన్మార్గంలో సంపాదించిన డబ్బు పదిమందికి పంచడంలో ఎంతో ఆనందం కలుగుతుంది అన్నారు. 30 మంది కులమతాలకతీతంగా నిరుపేదలకు నెలసరి సరిపడా సరకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాకూబ్, షఫీ, సోహేల్, షేక్షావలి, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో అక్రమ మొరం టిప్పర్ల పట్టివేత



**మంచిర్యాల, జూలై 20 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్ సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను మైనింగ్ శాఖ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. తహశీల్దార్ రోహిత్ దేశ్‌పాండే వెల్లడించిన వివరాల ప్రకారం, మండలంలోని అందుగులపేట శివారులో సోలార్ పవర్ ప్లాంట్ పనుల నిమిత్తం గుట్టను చదును చేస్తున్నారు. అయితే అక్కడి నుంచి తవ్విన మొరాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారని సమాచారం ఆధారంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు.
ఇది వాస్తవానికి స్థానికుల పలు పర్యాయాలు ఫిర్యాదులు చేయడంతో అధికారుల దృష్టికి వెళ్లిన విషయం. దీనిపై మైనింగ్ శాఖ పూర్తి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## వైశ్య రాజకీయ రణభేరి గోడపత్రిక ఆవిష్కరణ



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (జులై 20)**
హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన గ్రౌం డ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి స్వగృహం వద్ద రణభేరి కన్వీనర్ కాచం సత్యనారాయణ ఆదేశాల మేరకు వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను వైశ్య సోదరుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వందనపు ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల నుంచి వైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవం తం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల యాదగిరి, సముద్రాల నగేష్, ఆగిరు రవి, వీరమల్ల యాదయ్య, ఉప్పల సత్యనారాయణ, దాచేపల్లి మధు, కొమిరిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి పూజలు





### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 20):**
షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు సాయి బాబా కాలనీలో బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “బోనాల పండుగ మాకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు. ఇది మన ఐక్యత, మన గొప్ప సంస్కృతి, మరియు మన విలువలకు నిదర్శనం. తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను,” అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, మురళీమోహన్ (అప్పి), కాలనీ వాసులు అమర్నాథ్ రెడ్డి, వెంకన్న బాబు, మంగ శంకర్, శ్రీను, శ్రీశైలం, కాలనీ పెద్దలు బ్యాంకు వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కిరణ్, బబ్లు రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నీరటి వాసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

### బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

### పూజా కార్యక్రమాలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 20):**
అమ్మ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించమ్మ అని వేడుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డ్ లో జరుగుతున్న పోచమ్మ బోనాలలో బాగంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సి నాగర కుంట నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ లత శ్రీశైలం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్, భాను శర్మ, సెక్రెటరి శ్రీను, క్యాషియర్ షాప్ శ్రీశైలం, కాలనీ పెద్దలు అమర్నాథ్ రెడ్డి బ్యాంకు వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ , శివ, వెంకన్న బాబు ,కిరణ్, బబ్లు రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, అనిల్, దినేష్ సాగర్, సుధీర్, మధు, గుట్ట రాజు, శబరిష్, అన్మరి రాజు, నరసింహ, జిజో జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి బోనాల జాతర వైభవంగా నిర్వహణ





**మందమర్రి బుర్రగూడెం, జూలై 20 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని బుర్రగూడెంలో ఈ రోజు ఆషాఢ మాసం సందర్భంగా త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయంలో మహంకాళి అమ్మవారి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.
ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు పారంపర్య వస్త్రాల్లో అలంకరించుకొని బోనాలు ఎత్తుకొని ఆలయానికి శోభాయాత్రగా వచ్చారు. పోతరాజుల ఆడపాటలు, డప్పు చప్పుల మధ్య ఊరేగింపు ఎంతో వైభవంగా సాగింది. ఆలయంలో మహంకాళి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు మాట్లాడుతూ %-% “అమ్మవారి కృపతో గ్రామంలో వ్యాధులు తొలగిపోవాలి, సుఖశాంతులతో పాటు పంటలు బాగా పండాలని మనసారా కోరుకున్నాం” అని తెలిపారు. పురాతన సంప్రదాయాల ప్రకారం చేపట్టిన ఈ బోనాల జాతర గ్రామస్తుల భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

## పోచమ్మ బోనాల జాతరలో మొక్కులు చెల్లించిన మంత్రి



**మందమర్రి నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి. జులై 20:**
మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పోచమ్మ బోనాల జాతర వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో భాగంగా మంత్రి గారు స్వయంగా బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి పోచమ్మ దేవిని దర్శించి రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ “ఇలాంటి జాతరలు మన సంస్కృతి గొప్పతనాన్ని చాటడమే కాదు, ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. పోచమ్మ తల్లీ ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను,” అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, ఇతర ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతంగా నిర్వహించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జూలై 20)**
శనివారం రాత్రి సమయంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను చింతపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఆదివారం తెల్లవారు జామున ఐదు గంటల సమయంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ (గస్తీ) చేస్తుండగా నసర్లపల్లి గ్రామం ప్రధాన రహదారిపై దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన ట్రాక్టర్ (ఇంజన్ నెం. టిజి05%u%7666, ట్రాలీ నం. టిజి 05%u%7665)లో అదే గ్రామంలోని వాగు నుండి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో ఇసుకను నసర్లపల్లి గ్రామానికి అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## దౌడెపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల ఉత్సవం



**మంచిర్యాల జిల్లా, జూలై 20 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
లక్షెట్టిపేట మండలంలోని దౌడెపల్లి గ్రామంలో ఆదివారం తొలిసారిగా గంగమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినాయి. గ్రామస్థుల సమ్మిళితంగా జరిగిన ఈ పూజా కా ర్యక్రమంలో గంగపుత్రులు గంగమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.
భక్తులు గంగమ్మ తల్లి ఆశీస్సులు కోరుతూ, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు, గ్రామ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మేళతాళాలు, పల్లకి ఊరేగింపులతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో అలరించింది.

## వీధి కుక్కల దాడిలో మేకలు మృత్యువాత



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 20):**
వీధి కుక్కల దాడిలో మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో రైతు కురువ మల్లేష్ వ్యవసాయ పొలంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కొట్టంలో ఉన్న నాలుగు మేకలను వీధి కుక్కలు కొరికి చంపాయి. దాడిలో సుమారు 50 వేల రూపాయల నష్టం వాటిల్లినట్టు రైతు మల్లయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## వడ్ల శాంతయ్య కుటుంబానికి యువనాయకుని మానవీయ తోడ్పాటు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 20) :**
షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట్ మండలం పరిధిలోని కొండా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల శాంతయ్య కన్నుమూసిన దుఃఖ వార్త వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంలో, వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ మానవీయతతో ముందుకొచ్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ,5000 ఆర్థిక సహాయం అందజేస్తూ, శోకసంతప్త కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, కొక్కల్ల కుమార్, దశరథ్, మహ్మద్, తక్రుభ్, మాధవ్, శ్రీశైలం, వడ్ల ఖాజా తదితరులు పాల్గొని, శాంతయ్య కుటుంబాన్ని ఆదరిస్తూ మానవీయ విలువలకు తగిన వినయంతో ప్రవర్తించారు. ఇలాంటి ఉదారమనోభావాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**మర్రిగూడ-నేటి ప్రభాత సూర్య:**
ఆలేరుమాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ బూడిద బిక్షమయ్య గౌడ్ ను నాగోల్ ని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన మంత్రి వివేక్



**చెన్నూరు, జూలై 20 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఆదివారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 246 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 25 కోట్లు విలువ చేసే వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి పంపిణీ చేశారు.
పరుగులు పెట్టే అభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. అనంతరం చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

# ఘనంగా బీరప్ప బోనాలు

**బోనాలతో ఊరేగింపుగా వస్తున్న గ్రామస్తులు**

**సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై ఉయ్యాల మధు కు సన్మానం**



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 20):** మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా బీరప్ప బోనాలు ఆదివారం కనుల పండుగగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి బీరప్ప స్వామికి నైవిద్యాన్ని సమర్పించారు. భక్తులు బీరప్ప స్వామిని మొక్కలు చెల్లించుకున్నారు. దారి పొడవున పోతురాజుల విన్యాసాలతో, శివసత్తులు పునకాలు ఆకర్షించాయి. ఈ ఉత్సవాలను గొల్ల కురుమలు ఐక్యంగా ఈ పండుగను జరుపుకున్నారు. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై ఉయ్యాల మధు కు సన్మానం చేశారు. గ్రామంలో యాచారం పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పండుగలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వస్పరి యాదయ్య, కరికే మల్లేష్, యమ్మా భాష, గొరిగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా సరోజినీ అమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**బోనాల పండుగలో యువకుల భక్తి సందడి సరోజిని అమ్మకు ఘన పూజలు**



**షాబాద్: నేటి ప్రభాత సూర్య (20)** అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించండి అమ్మ అని వేడుకున్నారు సర్దార్ నగర్ గ్రామంలో జరుగుతున్న సరోజినీ అమ్మ బోనాలలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న యూత్ యువకులు, ప్రతి సంవత్సరం బోనాల వేల తాము ఈ విధంగా అమ్మవారికి సేవలు చేస్తామని యువకులు చెబుతున్నారు ఇది తమకు ఆధ్యాత్మికతను కలిగిస్తుందని ప్రజలందరికీ శాంతి ఆరోగ్యం కలగాలని కోరుకుంటాం అంటున్నారు, ఈ కార్యక్రమంలో మోర్సు రాజు, మర్పల్లి విష్ణు మర్పల్లి చెన్నయ్య మర్పల్లి పవన్ మర్పల్లి చందు బండారి బాలరాజ్ తుపాకుల చందు తటికెల యాదయ్య, గడ్డమీద నరేష్ గడ్డమీది సురేష్,కాకునూరి సందీప్ కాకునూరి నవీన్ జానంపేట కార్తీక్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ స్టెప్పులతో మంత్రముగ్ధం చేసిన బోనాల జాతర

**పోతురాజులతో నృత్యాలు చేతిలో చర్నకోలు పట్టి చిందులేసిన ఎమ్మెల్యే**

**షాద్‌నగర్‌లో బోనాల పర్వదినం ఘనంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవ వేడుకలు**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ అల్వాల దర్శన్ గౌడ్ (జూలై 20):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన బోనాల జాతర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోతురాజులతో కలిసి వేషధారణలో నృత్యాలు చేసి, చేతిలో చర్నకోలు పట్టి అమ్మవారి ముందు చిందులు వేసి ప్రజల్ని మంత్రముగ్ధం చేశారు. "ఏయ్ చిందేయ్.. శివమెత్తేయ్..." అంటూ ఊపెత్తిన ఈ ఉత్సవాలు భక్తి, సంస్కృతి, ఉల్లా సంతో జల్సాగా మారాయి. బోనాల సందడితో జోష్ పెంచిన ఎమ్మెల్యే శంకర్ పట్టణంలోని 6వవార్డు సాయిబాబా కాలనీ, 7వ వార్డు సాయిబాలాజీ టౌన్‌షిప్ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం, 9వ వార్డు మల్లికార్జున కాలనీ వంటి ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల మధ్యకే వచ్చి, భక్తులతో కలిసి ఆడిపాడిన ఎమ్మెల్యే శంకర్ %-% ప్రజల అనుభూతులకు భాగస్వామిగా మారారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ , సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం, బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్ (అప్పి), రాయికల్ శ్రీను, ఖదీర్, నరేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, శ్రీను నాయక్, దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# ఆమనగల్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి



- ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ బోడా ముత్యాలు
- చింతపట్లలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం
- అధ్యక్షులుగా కొండ్రు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి కందుకూరు రాజశేఖర్





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 20):** నేడు రంగారెడ్డి జిల్లాలో ఆమనగల్ లో వికలాంగుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బోడ ముత్యాలు పిలుపునిచ్చారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని 14 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని బోడ ముత్యాలు ప్రకటించారు. అధ్యక్షులుగా కొండ్రు శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా జోగు మహేష్, అధికార ప్రతినిధిగా మచ్చ నాగేష్, మస్కు దేవేందర్ సలహాదారుడు, ప్రచార కార్యదర్శిగా మస్కు బన్నీ, కుంటిరి శంకర్, సభ్యులుగా అరుణ్ కుమార్, ఎం నవీన్, ప్రవీణ్, ఎం ఎన్ రమేష్, ఎం కార్తీక్, ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని ప్రకటిం చారు. వికలాంగులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు , మాదిగ కార్యకర్తలు, నాయకులు సానుభూతిపరులు సమ యానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మచ్చ జంగయ్య, చెక్క రమేష్, జోగు సత్యం, మచ్చ అరుణ్ కుమార్, గండు మహేష్, మస్కు సాయి, కొండ్రు కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ అలా అని వుంటే ఇమేజ్ మరోలా ఉండేది..

**సీఎం పీఠంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

**కాంగ్రెస్‌లో దుమారం**

**అసమ్మతి గళాలకు అందొచ్చిన అస్త్రం..?**

**కాంగ్రెస్ లెక్కలు రేవంత్ ఇంకా అర్థంచేసుకోలేదా**

**(నేటి ప్రభాత సూర్య-ఎడిటర్ పొలగోని రాజేష్)**



కాంగ్రెస్ పార్టీలో రాణించిన వ్యక్తి ఎక్కడైనా రాణిస్తాడు అన్న నానుడి ఉంది. అదే విధంగా రేవంత్ రెడ్డి ఎక్కడైనా సరే రాణిస్తారు అన్న ఉదాహరణలూ ఉన్నాయి. ఈ రెండింటిపై తాజాగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ చర్చకు తెరవేవడానికి తాజాగా సీఎం పీఠంను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే. తాజాగా ఓ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రాసిపెట్టుకో మరో పదేళ్లు అనగా వచ్చే 2034 వరకు తానే సీఎంగా ఉంటానని స్పష్టంచేశారు. వాస్తవానికి విపక్షాలను మానసికంగా దెబ్బకొట్టాలంటే రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వందశాతం కరెక్ట్ అనే చెబుతారు. కానీ ఓ జాతీయ పార్టీలో మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అదే సందర్భంలో బీసీ సీఎం అన్న నినాదాలు కూడా గత కొంత కాలంగా సాగుతున్నాయి. ఈ తరుణంలో నెక్స్ట్ సీఎం బీసీ వ్యక్తియే అవుతాడు అని ఓ సందర్భంలో టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో మరో పదేళ్ల పాటు తానే సీఎం అంటే ఆ ఛాన్స్ కేసీఆర్ కే కాదు బీసీ వ్యక్తికి కూడా లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేసినట్లు అవుతుంది. ఇపుడు ఇదే రాజకీయ వర్గాల్లో మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ సాగుతోంది.

**రేవంత్ కాంగ్రెస్ ను పూర్తిగా అర్థంచేసుకోలేదా...?**

కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు తెలిసిన వారూ ఉన్నారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగానే రాజకీయాల గురించి తెలిసినా వారు ఉన్నారు. దూకుడు రాజకీయాలతో రాణించిన రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ను పసిగట్టలేకపోయారు అన్న చర్చ సాగుతోంది. తాను అనుకున్న లక్ష్యంచుట్టూనే రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహాలు ఉంటాయి. అందుకే ఆయన రాజకీయ ప్రస్థానం చాలా వేగంగా ఎగబాకి ఏకంగా సీఎం పీఠం అందుకొనేంతగా చేరుకొంది. ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో ఆయన ఎదిగిన తీరు అనన్యసామాన్యమనే చెప్పాలి. కాంగ్రెస్ అంటేన ఒక మహా సముద్రం. ఇందులో ఎవరేంటి అన్నది అర్థం కాదు. అయితే రేవంత్ రెడ్డికికాంగ్రెస్‌హైకమాండ్ పూర్తి మద్దతు ఉండటంతో స్వతంత్రంగ దూసుకెళ్తున్నారు. అయితే ఆయన తరచూ పదేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పుకొచ్చేవారు. కానీ తాజాగా ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 2034 వరకూ మరో పదేళ్ళ పాటు తానే తెలంగాణా సీఎం గా ఉంటాను అని గట్టిగా చెప్పారు. అప్పటిదాకా హస్తమే రాజ్యం చేస్తుంది కాబట్టి ఆశలు అన్నీ వదిలేసుకోవాలని కూడా బీఆర్ఎస్ కి సూచించారు. అయితే రేవంత్ రెడ్డి ఈ గంభీర ప్రకటన అనుకోవచ్చు. సవాల్ అనుకోవచ్చు. ధీమా అనుకోవచ్చు. తన నోటి నుంచి వెలువరించేటపుడు ఎదురుగా ఉన్న బీఆర్ఎస్ గులాబీ పార్టీనే కాదు కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతి స్వరాలను కూడా ఆయన పరిగణనలోనికి తీసుకోవాలి. అక్కడే సీఎం రేవంత్ రెడ్డి స్మాల్ మిస్టేక్ చేశారని అంటున్నాయి రాజకీయ వర్గాలు. ఆయన పదేళ్ళ పాటు తెలంగాణాలో కాంగ్రెస్ అధికారం ఉంటుందని చెప్పడం వరకూ సబబే అనుకోవాలి కానీ తానే ఆ మొత్తం కాలం సీఎం అనేసారికి మాత్రం కాంగ్రెస్ వర్గాలకు అందులో సీనియర్లకు ఎక్కడో ఆవేదన నిరాశ కలుగుతుందని ఊహించలేకపోయారు రేవంత్ రెడ్డి.

కాంగ్రెస్ లో చూస్తే దాదాపుగా అందరూ సీఎం క్యాండిడేట్లు గానే ఉంటారు. అలాంటి కాంగ్రెస్ లో సీనియర్లను కాదని రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇవ్వడం ఒక అద్భుతమే అనుకోవాలి. మరి ఆయన పదేళ్ళు తానే సీఎం అంటే ఎప్పటికైనా ఆ కుర్చీ ఎక్కాలనుకునే సీనియర్లకు నిండా నిరాశ కలుగుతుంది. ప్రజల్లో ఉన్న చరిష్మా ఆధారంగా రేవంత్ రెడ్డి ఈ ఐదేళ్ళూ సీఎం గా ఉండవచ్చు. మళ్ళీ పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తే ఆయనకే హైకమాండ్ పిలిచి మళ్లీ సీఎం పీఠం అప్పగించవ్చు. కాంగ్రెస్ లోనే పుట్టి జీవితాంతం ఆ పార్టీలో ఉంటూ మూడు దశాబ్దాల పాటు సీఎం పదవి కోసం వేచి చూసిన వైఎస్సార్ సైతం తానే పదేళ్ళ పాటు సీఎం అని అనలేదు. ఇక జాతీయ స్థాయిలో చూస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. ఒక వేళ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వివిధ రాష్ట్రాల్లో బలపడితే అపుడు పరిస్థితి లెక్కలు వేరుగా ఉంటాయి. అలాంటి సమయాల్లో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయనకే చేటు చేస్తాయన్నది రాజకీయ వర్గాల భావన. అదే సందర్భంలో బీసీ సీఎం అని డిమాండ్ వస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సొంత పార్టీలోని తన ప్రత్యార్థులకు అస్త్రం అందించినట్లేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ లో మొదలైన అలజడి ఇపుడే చల్లారుతుందా లేదా ఇంకా కొనసాగే అవకాశముందా అన్నది వేచిచూడాల్సిందే.

# ఆరుట్ల ఊర పోచమ్మ పలారం బండి ఊరేగింపుకు మల్రెడ్డికి ఆహ్వానం



**మంచాల- నేటి ప్రభాత సూర్య,జోన్ ఇంచార్జ్ (జులై 20)** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఊర పోచమ్మ బోనాల జాతర సందర్భంగా ఈనెల 31 గురువారం సాయంత్రం 5 గంటలకు "మండపం బాయ్స్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మాజి మున్సిపాలిటీ ఛైర్మన్ మల్రెడ్డి నిరంజన్ రెడ్డిని ఆహ్వానించిన ఆరుట్ల మండపం బాయ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు. ఆహ్వానించిన వారిలో వీరమల్ల బబ్లు గౌడ్, ఆమంచ అఖిల్,ఓరుగంటి సాయి,జిలమోని ప్రవీణ్, జిలమోని మహేష్,నీళ్ల రాజు, నీళ్ల శివ,నీల గణేష్,జిలమోని చింటూ, పిడుగు టిల్లు,పిడుగు రాజు, బోళ్ళ చింటూ, వీరమల్ల శివరం, కాసుల సాయి తదితరులు పాల్గొన్నారు.



మహంకాళి బోనాలలో భాగంగా ఆదివారం ఉప్పుగూడలో అమ్మవారికి బోనాలు సమర్పించడానికి వెళ్తున్న మహిళలు. డప్పు దరువుల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు అలరిస్తుండగా అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్న మహిళలు. బోనం సమర్పించిన వారిలో కడమోని శ్రీ సాహితి, కడమోని సౌమ్య, గడ్డం శాన్వి, కడమోని కుమార్ తదితరులు ఉన్నారు.

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాతసూర్య, జోన్ ఇంచార్జ్ (జులై 20)**




# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి వివేక్





**మంచిర్యాల జిల్లా, జూలై 20 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** చెన్నూరు మండలం కిష్టంపేటలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి, జిల్లా వ్యాప్తంగా ఉన్న 246 స్వయం సహాయ మహిళా సంఘాలకు రూ.25 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ: "గత ప్రభుత్వం మహిళల శ్రేయస్సు గురించి మాటలు చెప్పినా, వాస్తవానికి విస్మరించిందని" విమర్శించారు. "కేసీఆర్ మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న మాటలు చెప్పి తానే కోటీశ్వరుడయ్యాడు" అంటూ ఎద్దేవా చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల వృథా ఖర్చుతో, కేవలం కాంట్రాక్టర్లను ధనవంతుల్ని చేసింది. బ్యాక్ వాటర్ వల్ల పంటలు నశించాయి. అప్పట్లో రైతుల కోసం ప్రభుత్వాన్ని నేను కోరిన వైనం గుర్తుంచుకోవాలి" అన్నారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల గురించి:

'ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం"

"వడ్డీలేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని సంకల్పించాం""ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ (200 యూనిట్లు), మెరుగైన రవాణా సదుపాయాలు అందిస్తున్నాం"

"చెన్నూరు నుంచి కొత్తగా 5 బస్ సర్వీసులు ప్రారంభించాం. బస్ డిపో స్థాపన కోసం రవాణా మంత్రితో చర్చలు సాగుతున్నాయి"

"సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోంది". "విద్య, వైద్యం పై ప్రభుత్వం దృష్టిసారిస్తోంది. గత 18 నెలల్లో 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేశాం"

"సన్న బియ్యం పంపిణీతోపాటు, రైతులకు సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం"

"చెన్నూరు నియోజకవర్గంలో కొత్తగా 8,000 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఎండాకాలంలో 200 బోర్లు వేసి నీటి ఎద్దడి నివారించాం" అని వివరించారు.